ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో పడకలు పెంచాలి

మంత్రి రాజనర్సింహతో మాట్లాడుతున్న తుమ్మల

ఖమ్మం, జనవరి 8 : ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు కార్పొరేట్ స్థాయిలో అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిని 575 పడకలకు పెంచాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. బుధవారం రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణితో కలిసి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల పనితీరుపై సమీక్షించారు. జిల్లా ఆసుపత్రిలో ఆధునిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు. జిల్లా మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని వైద్యశాఖమంత్రి రాజనర్సింహను తుమ్మల కోరగా పరిశీలించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

గోపా క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 8 : జిల్లా గౌడ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్‌కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం జరిగింది. ఖమ్మం నగరంలోని శ్రీదేవి నర్సింగ్ వైద్యశాలలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, గోపా జిల్లా అధ్యక్షుడు గుడిద శ్రీనివాసరావు సంఘం నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం నాయకులు రామకృష్ణ, నెహ్రూ, నర్సింహరావు, వైద్యులు సురేందర్, రాంప్రసాద్, వినయ్‌కుమార్, మారుతిబాబు, రణదీర్, చిత్తలూరి లక్ష్మణ్, పోట్లపల్లి కిశోర్, పావని, శ్రీదేవి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి

వేంసూరు, జనవరి 8: వరంగల్, ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి ఉపాధ్యాయులను కోరారు. బుధవారం వేంసూరు ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. అలుపెరుగని పోరాటయోధుడు నర్సిరెడ్డి విజయం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్లు, జనవరి 8: మండలంలోని రావినూతల గ్రామంలో సోలార్‌ప్లాంట్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ తెలిపారు. బుధవారం మండలంలోని రావినూతల గ్రామంలో నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. దీనికి సంబంధించి నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఆర్ఐ గుగులోతు లక్ష్మణ్, ఐకేపీ ఏపీఎం పద్మలత, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్

మామిళ్లగూడెం, జనవరి 8: రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ప్రజాభవన్ నుంచి మంత్రులు అనసూయ(సీతక్క), కొండా సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం నుంచి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. టీజీఎస్ రెడ్కో ద్వారా టెండర్లు పిలుస్తామని భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో 150 ఎకరాల భూమి తగ్గకుండా సేకరించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించామని తెలిపారు. ఇంకా 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్, డీఆర్‌డీవో సన్యాసయ్య, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సురేందర్ పాల్గొన్నారు.

చదువు కోసం చేసే సేవ శాశ్వతం

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



ల్యాప్‌టాప్ అందిస్తున్న కలెక్టర్

మామిళ్లగూడెం, జనవరి 8 : సమాజంలో పేద విద్యార్థుల చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం సహార మినిస్ట్రీస్, తానా ఫౌండేషన్ సహకారంతో జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాలుగు లక్షల విలువ చేసే 8 ల్యాప్‌టాప్‌లు, 4 సైకిల్స్, దివ్యాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్స్, రఘునాథపాలెం కేజీబీవీలో అవసరమైన 20 వేల విలువ చేసే సైన్సు ల్యాబ్ పరికరాలను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ముందుకొచ్చిన దాతలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సహార మినిస్ట్రీస్ అధ్యక్షుడు లాల్‌బహుదూర్ శాస్త్రి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షుడు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తం, సుబ్బారావు, రాణాప్రతాప్, నున్న కృష్ణప్రియ, నిర్మల, కృష్ణారావు, అర్జున్‌రావు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి సిద్ధం

ఖమ్మం రూరల్, జనవరి 8: సంక్రాంతిలోపు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. మూడు బ్లాక్‌లలో 84 ఇండ్ల నిర్మాణం పూర్తి దశలో ఉన్నదని, రెండు రోజుల్లో బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్రాంతిలోపు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్ధం చేయాలన్నారు.

లెప్రసీకాలనీలో పర్యటించిన కలెక్టర్

మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్డులోని లెప్రసీ కాలనీలో కలెక్టర్ పర్యటించారు. కాలనీవాసుల యోగక్షేమాలు, మౌలిక వసతులు, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇతర మౌలికవసతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. హౌజింగ్ పీడీ శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ ఆర్డీవో నర్సింహరావు, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, రూరల్ ఎంపీడీవో ఎస్ కుమార్ తదితరులున్నారు.

రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా

ధర్నా చేస్తున్న సీపీఐ నేతలు

మామిళ్లగూడెం, జనవరి 8: వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే దిశగా పాలన సాగిస్తున్న మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు ఆరోపించారు. బుధవారం సీపీఐ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దండి సురేష్, జమ్ముల జితేందర్‌రెడ్డి, జానీమియా, క్లైమెంట్, రమేష్, గోవిందరావు పాల్గొన్నారు.

గురుకులాల్లో అకడమిక్ తనిఖీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 8 : జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో బోధన అంశాలపై బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దానవాయిగూడెం, టేకులపల్లి, తిరుమలాయపాలెం గురుకులాల్లో విద్యాశాఖ నుంచి కేటాయించిన సీనియర్ ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ నిపుణులు పలు అంశాలను పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థుల ప్రగతి, పాఠాలు బోధించేందుకు రూపొందించుకున్న మెటీరియల్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ వంటి వాటిని పరిశీలించారు. ఆయా గురుకులాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

కొణిజర్ల, జనవరి 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు ఖాసీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఇన్‌చార్జి తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. పఠాన్ ఖాసీంఖాన్, కుమ్మరి గంటయ్య, చల్లా ఉపేందర్, బంటు లచ్చన్న, జరపల లాలు, నాగేశ్వరరావు, సేక్ సిద్దు, దాసరి కోటయ్య, చక్కల బూడిదమ్మ, ధరావత్ పెంటయ్య పాల్గొన్నారు.

సీపీని కలిసిన నాయకులు

సీపీ, ఏసీపీలకు డైరీ, పుష్పగుచ్ఛాలు అందిస్తున్న నాయకులు

ఖమ్మం రూరల్, జనవరి 8: జిల్లా గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు బుధవారం నగరంలోని సీపీ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, ఏసీపీలు తిరుపతిరెడ్డి, రమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి, సంఘం తరపున మద్రించిన డైరీ అందజేశారు. కార్యక్రమంలో గోవింద్, భద్రం, వడ్లకొండ శ్రీనివాస్, నర్సింహారావు, డిల్లీ ప్రసాద్ తదితరులున్నారు.

కరివేద అప్పారావుకు నివాళి

మధిర, జనవరి 8: మధిర పట్టణ ప్రముఖుడు, సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు తండ్రి అప్పారావు ఇటీవల మృతిచెందాడు. బుధవారం అప్పారావు చిత్రపటం వద్ద సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ నివాళి అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బోనకల్లు, జనవరి 8: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను ఆయన ఎంఈవో దామాల పుల్లయ్యతో కలిసి విద్యార్థుల భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూను తప్పనిసరిగా అందేలా చూడాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులను భోజనం, ఇతరత్ర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

విద్యార్థులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

పెనుబల్లి, జనవరి 8: మండల పరిధిలోని కుప్పెనకుంట్ల బాలుర గురుకుల పాఠశాల, హాస్టల్‌ను బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగయయి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయి మధ్యాహ్న భోజనం చేసి అనంతరం గురుకుల పాఠశాలలో హాస్టల్ విద్యార్థుల వసతి, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, ప్రిన్సిపాల్ మట్టా దేవజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెనుబల్లి, జనవరి 8: మండలంలో వివిధ గ్రామాల్లో మొత్తం 45 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులకు ఎన్‌పీఎస్ఎస్ యాప్‌పై శిక్షణ

రఘునాథపాలెం, జనవరి 8 : సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ స్టే మేనేజ్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించే నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్(ఎన్‌పీఎస్ఎస్) మొబైల్ అప్లికేషన్‌పై జిల్లాలోని రైతులకు బుధవారం వీ వెంకటాయపాలెం రైతువేదికలో శిక్షణ కార్యక్రమం జరిగింది. యాప్‌ని ఉపయోగించి తెగులును సులభంగా గుర్తించడంతో పాటు నియంత్రణ చర్యలపై వివరించారు. యాప్ ఉపయోగాలను తెలియజేశారు. ఈ శిక్షణలో హైదరాబాద్‌కు చెందిన ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఆర్.సునీత, వెంకట రెడ్డి, అసిస్టెంట్ అధికారులు ఉదయశంకర్, బసవాన్నప్ప, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి, జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి నవీన్ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న ఆర్‌టీసీ ఉద్యోగులు

ఖమ్మం, జనవరి 8 : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఖమ్మం రీజనల్ మేనేజర్ ఏ.సరిరామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 30మంది ఆర్‌టీసీ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఆర్ఎం మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

మధిర, జనవరి 8: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మధిర డిపో మేనేజర్ డీ.శంకర్‌రావు ఆధ్వర్యంలో మధిర డిపోలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆర్టీసీ సిబ్బందితో పాటు, మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, ఎం.సత్యవరప్రసాద్ రక్తదానం చేశారు.

సత్తుపల్లిటౌన్, జనవరి 8: రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కావాలి అని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మీ కోరారు. బుధవారం సత్తుపల్లి డిపో గ్యారేజీ ఆవరణలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె మాట్లాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు నుంచి వైద్య సిబ్బంది వచ్చి రక్తదాతలు నుంచి రక్తాన్ని సేకరించారు.

పెస్టివల్ డిస్ట్రిక్ట్ పోటీల్లో మధిర విద్యార్థుల ప్రతిభ

మధిర, జనవరి 8: ఖమ్మం జిల్లాలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ డిస్ట్రిక్ట్ లెవల్ పోటీల్లో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గ్రూప్ డ్యాన్స్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బహుమతులు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బీ.జయదాసు ఎన్ఎస్ఎస్ పీవో బీ.తారియా విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కొణిజర్ల, జనవరి 8: మండల పరిధిలోని తనికెళ్ల గ్రేస్ క్యాంపస్ నందు బుధవారం గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి డీ.అబ్రహ్మం చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లు, గిఫ్ట్‌ప్యాకెట్లు, స్నాక్స్ అందించారు. కార్యక్రమంలో గ్రేస్ ప్రిన్సిపాల్ శ్రీవేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధిరలో సబ్‌జైల్ ఏర్పాటుకు స్థలం గుర్తింపు

మధిర, జనవరి 8: మధిరలో నూతనంగా సబ్‌జైల్ నిర్మాణానికి స్థలాన్ని గుర్తించినట్లు జైళ్ల శాఖ రాష్ట్ర డీఐజీ సౌమ్యమిత్ర బుధవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. మధిర ప్రాంతంలో 1923 నుంచి సబ్‌జైల్ ఉండేది. ఆ జైల్ కాస్తా శిథిలావస్థకు చేరుకోవడంతో 1993లో మరోసారి డీఐజీ నరసింహారెడ్డి కొత్త భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఈ జైల్‌ను ఖమ్మం జిల్లా జైల్‌కు తరలించారు. ప్రస్తుతం నూతనంగా కోర్టు భవనం కూడా మంజూరు కావడంతో పనులను ప్రారంభించారు. నూతనంగా ఈ జైల్ నిర్మాణం కోసం మధిర మండలంలోని ఆత్కూరు గ్రామంలో ప్రభుత్వ భూమికి చెందిన మూడు ఎకరాల 15 కుంటల భూమిని గుర్తించి ఆ స్థలంలో నిర్మాణం చేయనున్నట్లు సమాచారం.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఓర్సు పెద్ద అంజి** S/o. వీరస్వామి, **వయస్సు:** 38సం॥లు, నివాసం: ఇ.నెం. 3-232/1, పుల్లయ్య బంజర్ రోడ్డు, కల్లూరు గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, కల్లూరు గ్రామపంచాయితీ పరియాలోని, కల్లూరు రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణము : 128-00చ॥గ॥ స్థలము లేదా 107-02చ॥మీ॥,**డాక్యుమెంట్ 2021/2024,** నివేశన స్థలము దానిలో గల ఇంటి నెం. 3-232 (Assessment No.951) నెంబరు గల ఆర్‌సిసి బిల్డింగ్ వైశాల్యం : 144 చ॥అ॥ స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు:** నంద్యాల గోపాలరావు & హనుమంతరావు గారి ఇల్లు, **పడమర:** ఓర్సు శ్రీను గారి ఇల్లు, **ఉత్తరము :** కుంచాల జనార్దన్‌రావు గారి ఇల్లు, **దక్షిణము :** గ్రామపంచాయితీ రోడ్డు

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పూటుకూరి ఉపేంద్రబాబు** S/o. వెంకటేశ్వర్లు, **వయస్సు:** 39సం॥లు, నివాసం: ఇ.నెం. 1-191, కొడవటిమెట్ట గ్రామము, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా, తల్లాడ రెవిన్యూ మండల పరిధిలోని, కొడవటిమెట్ట గ్రామపంచాయితీ ఏరియాలోని, కొడవటిమెట్ట రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణము : 164.83 చ॥గ॥ స్థలము లేదా 137.81 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం: 2034/2024,** నివేశన స్థలము దానిలో గల ఇంటి నెం. 1-81/A (Assessment No.131) నెంబరు గల ఆర్‌సిసి బిల్డింగ్ వైశాల్యం :477 చ॥అ॥ స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు:** మోదుగు జయరాజు గారి ఇల్లు, **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరము :** మోదుగు ముత్తయ్య గారి ఇల్లు, **దక్షిణము :** కాంపెల్లి వెంకటేశ్వర్లు గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మండలాల్లో మొగిలి కళాకారుల కమిటీలు

కూసుమంచి(నేలకొండపల్లి), జనవరి 8: జిల్లాలోని అన్ని మండలాల్లో మొగిలి సేవా సమితి ఆధ్వర్యంలో కళాకారుల కమిటీలు వేయాలని నిర్వాహకులు తెలిపారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు. తునికి పాటి లక్ష్మణాచారి, జగన్‌మోహన్ రావు, మేకల వెంకటేశ్వర్లు, ఏపూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్తుపల్లి కిరాణా షాపులో చోరీ

సత్తుపల్లిటౌన్, జనవరి 8: సత్తుపల్లి పాతసెంటర్‌లోని ఓ కిరాణాషాపులో చోరీకు పాల్పడ్డారు. మంగళవారం అర్ధరాత్రి షాపు పైన రేకులను కట్ చేసి సీలింగ్ పగులగొట్టి లోపలికి చొరబడి సుమారు రూ.50 వేల విలువ గల వస్తువులను అపహరించాడు. ఉదయం షాపు తీసిన యజమాని చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తినట్లు పోలీసులు తెలిపారు.

కరపత్రం విడుదల

వైరాటౌన్, జనవరి 8: మున్సిపాలిటీ పరిధిలోని ఇండోర్ స్టేడియం ఖాళీ స్థలంలో రవళి కళానిలయం చారిటబుల్ ట్రస్ట్ గద్వాల రమేష్ ఆధ్వర్యంలో ఈ నెల 13న జరుగనున్న రెండు జిల్లాల స్థాయి పాటల పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం బొర్రా రాజశేఖర్ విడుదల చేశారు. రమేష్, రామారావు, సత్యం పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

చికిత్స పొందుతూ విద్యార్థి ఆత్మహత్య

పెనుబల్లి, జనవరి 8: ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి మృతిచెందిన ఘటన మండలంలో ఏరుగట్ల గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని ఏరుగట్ల గ్రామానికి చెందిన సాగబోయిన ఆనంద్(17) తనకు కుటుంబసభ్యులు మోటార్‌సైకిల్ కొనివ్వలేదని మనస్తాపంతో ఈ నెల 5న పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

విద్యార్థులకు అల్పాహారం

వైరాటౌన్, జనవరి 8: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహాయంతో వైరాలోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నామని క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు.

దుప్పట్లు పంపిణీ

తిరుమలాయపాలెం, జనవరి 8: మండలంలోని వెదుళ్ల చెరువులో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేట్ ఖమ్మ ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పం